# శ్రీ సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



2 లో

సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 5 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 20






స్థానిక ఎన్నికలకు యంత్రాంగం ఏర్పాట్లు

రిజర్వేషన్ల వైపు ఆశావహుల చూపు

పోరుకు సిద్ధమవుతున్న ఆశావహులు

# ఎన్నికల కోలాహలం



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , ఫిబ్రవరి 04...**

గ్రామాల్లో స్థానిక ఎన్నికల కోలాహలం మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. మంత్రి ప్రకటనతో ఆశా వహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరో రెండు వారాల్లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనటంతో ఉమ్మడి జిల్లాలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు మిగతా 2లో..




అంతరాలు లేని సమాజమే ధ్యేయంగా

## సిపిఐ ఉద్యమాలు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

జనగామలో భారీ ర్యాలీ

జనగామలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

2 లో



## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు

క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సను అందుబాటులోకి తీసుకురావాలి

క్యాన్సర్ రోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలి

ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉంటే క్యాన్సర్ కారకాలను అధిగమించవచ్చు

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

6 లో



## వెంకటాపురం సిడిపిఓ ఆత్మహత్యాయత్నం

6 లో

## మినీ మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉదయభాను 2లో..





## శ్రీ సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



కాళేశ్వరం ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ సూర్యనారా యణ స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా స్వామివా రికి ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ మరియు మాజీ ధర్మకర్తలు మెంగాని అశోక్, రామ్ రెడ్డి ,గ్రామస్తులు, భక్తులు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉదయభాను



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) : మేడారం సమ్మక్క సారమ్మ మినీ జాతరతో పాటు మేడా రం నుండి ఐలాపూర్ వయా ఊరటం కొండాయి మీదుగా ప్రత్యేక బస్సులను నడపను న్నట్టు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉదయభాను ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయి నపల్లి మీదుగా కొండాయి మూడు బస్సులు నడిపిస్తామని తెలిపారు. ప్రజలు ఈ ఆర్టీసీ బస్సుల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## ఆరూరి రమేష్ కు పర్వతగిరి మండల పలు పార్టీల నాయకుల పరామర్శ



పర్వతగిరి (ఫిబ్రవరి 4) సూర్యా న్యూస్: జనగామ జిల్లా జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూ రి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ చనిపోయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి పర్వతగిరి మండల పలు పార్టీ నాయకులు నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు బిజెపి జిల్లా నాయకులు పట్టాపురం ఏకాంతంగౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్ ఇస్లావత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోలాహలం

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఓటరు జాబితాలు పట్టుకుని ఆశావహులు సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. ఇప్పటికే పోరుకు సిద్దమైన ఆశావహులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ప్రతి రోజు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్నారు. వార్డులో తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తున్నారు. కు లాల వారీగా తమ బలాన్ని అంచనా వేసుకుంటున్నారు. యువతను ఆకర్షించేందుకు పండగలు, పబ్బాలకు తాయిలాలు ఇస్తుండడమే కాక శుభ, అశుభ కార్యాల్లో స్థానికు లతో మమేకమవుతు న్నారు. ఏ కార్యక్రమమైనా వాలిపోతున్నారు. ప్రజల కు చేరువయ్యేందుకు యత్నిస్తున్నారు. అయితే ఏడాది కాలంగా పంచా యతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతుంది. ఈ నేపథ్యంలో సాధ్యమై నంత త్వరగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పుడు తేదిలు ప్రకటించినా పక్రియ నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా ల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమైన్నారు.

### రిజర్వేషన్ల పై వీడని ఉత్కంఠ ....

అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణ కు ముమ్మర ఏర్పాట్లు చేస్తుంటే రిజర్వేషన్ల పై మాత్రం ఇంకా ఉత్కంఠ వీడటం లేదు. గత ప్రభుత్వం పం చాయతీ రిజర్వేషన్లను పదేళ్ల పాటు అమలయ్యేలా 2019లో పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్ట ప్రకారం రిజర్వేషన్లు మార్చ కుండా ఎన్నికలు నిర్వ హించాలి. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయ నున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. బీసీ రిజర్వేషన్ల సమగ్ర కుటుంబ సర్వే సమాచారం కూడ వచ్చింది. ప్రభుత్వం రిజర్వేషన్ల ను కొత్తగా ఖరారు చేయనుండటంతో అవి మారే అవకాశం ఉంది. దీంతో ఆశావహులకు టెన్షన్ పట్టుకుంది. ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వారందరూ తమ స్థానాల్లో ఏ రిజర్వేషన్ ఖరారవుతోందోనని అసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### త్వరలోనే ఖరారు కానున్న బీసీల రిజర్వేషన్లు ....

రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు త్వరలోనే ఖరారు కానున్నాయి. బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేందుకు కీలకంగా మారిన సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలోని ముఖ్యం శాలను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలోని బీసీ జనాభా లెక్కలను సైతం తేల్చింది. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పై ఏర్పాటైన ప్రత్యేక కమిషన్ త్వరలో నే ని వేదిక సిద్ధం చేయనున్నట్లు తెలస్తోంది. వార్డులు, గ్రామాలు , మండలాలు , జిల్లాలు , పట్టణ , స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వానికి ని వేదిక ఇవ్వ నుంది. దీనిపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై బీసీ రిజర్వేషన్లు ఆధార పడి ఉంటాయి.

# అంతరాలు లేని సమాజమే ధ్యేయంగా సిపిఐ ఉద్యమాలు



### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

### జనగామలో భారీ ర్యాలీ

### జనగామలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

జనగామ అర్బన్, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ సూర్య: దేశ సంపద ప్రజలందరికీ చెందాలని, అంతరాలు లేని సమాజ నిర్మాణానికి సిపిఐ వంద సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) శత జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ లోని ప్రిస్టన్ గ్రౌండ్ నుండి కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన బహిరంగ సభ లో సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఐ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ నిర్మాణం కొరకు 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ పుట్టిందని, దేశవ్యాప్తంగా దున్నేవానికి భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమి పంచిందని అన్నారు. కుల,మత తత్వానికి, మతోన్మాదానికి





వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి 4,500 మంది సీపీఐ నాయకులు కార్యకర్తలు రక్త తర్పణం చేసారని అన్నారు. జిల్లాలో భారీ పరిశ్రమలు నెలకొల్పాలని, ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కృషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని, దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుట కు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో చీలిపోయి ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు బహిరంగ సభకు హాజరై వారు మాట్లాడుతూ దేశంలోని మావోయిస్టులు తమ పందాలు మార్చుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలకు కమ్యూనిస్టులతో కలిసి రావాలని వారు అన్నారు.కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం అయితే ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరడం ఖాయమని వారు అన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న ,చొప్పరి సోమయ్య , యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి అక్షింతల అంకురార్పణ

గణపురం రూరల్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోటి తలంబ్రాలకు అంకురార్పణ చేశారు. ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన కొన్ని సంవత్సరాలుగా భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి అక్షంతల కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి పర్వదిన సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గోటి అక్షింతల కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ధర్మ రావు పేట గ్రామస్థులతో పాటు బస్వరాజుపల్లి గ్రామస్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్ దూలం శంకర్ ఆకుల దామోదర్ బెనికి రాజు కేశెట్టి ఆదిరెడ్డి సింగం రాజవిరు గందే శ్రీను పనికెల వసంత ఆకుల స్వర్ణలత దూలం శ్రీలత జీడీ స్వర్ణలత దూలం జలజ పనికెల శివ కృష్ణ పొదిల గణపతి కడారి బాబు రత్నం మొగిలి చెరుకు స్వప్న అంబటి లక్ష్మి కుడారి కవిత పల్నాటి రాజక్క మొగిలిచర్ల విజయ గంపల కల్పన లు పాల్గొన్నారు.

## టియూఎఫ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలికి పరామర్శ



మల్హార్, ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డితో పాటు టియూఎఫ్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్ సోదరి కి సైతం మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చల్మెడ హాస్పిటల్ లో కంటికి శస్త్ర చికిత్స నిర్వహించుకోగా విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామి, భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్ తో కలిసి పరమార్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తెలంగాణ ఉద్యమ కారుల పాల్గొన్నారు.

## విజ్ఞాన్ హై స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



గీసుగొండ ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని 16వ డివిజన్ ధర్మారం వద్ద ఉన్న విజ్ఞాన్ హై స్కూల్ లో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా గోదాసి మహేష్,ఎంఈవోగా వజ్ర నిఖిల్, హెచ్ఎంగా మిరుకుర్తి కౌశిక్,పాఠశాల ఇంచార్జిగా మొకిడే అంజి వ్యవహరించగా,పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎన్. సూర్యనారాయణ,పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.రాజేశ్వరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల విలీన ప్రక్రియ గందరగోళం



## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ సవ్యంగా జరగలేదు అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట రూరల్ మండలం ఎంపీటీసీల డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా లో భూయి ష్టంగా ఉంది అన్నారు.నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి ఎమ్మెల్యే నిర్ణయం మేరకే అధికారులు పనిచేస్తున్నారు తప్ప ప్రజల భాగస్వామ్యం గానీ, ప్రతిపక్ష పార్టీల భాగస్వామ్యం గానీ పూర్తిగా మర్చిపోయారని తెలి పారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళితే ప్రభుత్వ నిర్ణయం అని చెప్తున్నారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలోనే చెన్నారా వుపేటలో అంతర్లీనమైన పాత ముగ్ధుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట రూరల్ మండలానికి కలిపి గురజాల ఎంపీటీసీ పరిధిలోకి తీసుకురావడమా, రాజుపేట గ్రామ శివారు దాటి కిలోమీటర్ దూరంలో ఉన్న ముత్తోజిపేట గ్రామాన్ని విలీనం చేస్తూ మ్యాపింగ్ చెయ్యడమేనా.!అసలు నర్సంపేట నుంచి ముత్తోజిపేటకు రవాణా మార్గం ఎట్లా ఉన్నదో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలి అని అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ విస్తరించాలని మున్సిపాలిటీ ప్రజలు ఎవరైనా అడిగారా.కేవలం ఉపాధి హామీ పథకం మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారు.ఇదేనా ప్రజా పాలన అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నర్సంపేట మున్సిపాలిటీ విలీన ప్రక్రియ పట్ల ఏఏ గ్రామాలను ఎందుకు కలిపారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. రూరల్ మండలంలో ఏడు ఎంపీటీసీలను ఏ ప్రతిపాదన కింద డీలిమిటేషన్ చేశారో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మండలపార్టీ అధ్యక్షులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ,మండల ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్స్,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు,క్లస్టర్ బాధ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో హస్తకళ నైపుణ్యా డే వేడుకలు

గణపురం రూరల్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో మంగళవారం హస్తకళ నైపుణ్యా వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సాంప్రదాయ చేతివృత్తులు హస్తకళ నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొం దించే దిశగా సృజనాత్మక వైఖరిని కలగజేయడానికి ఎం.జి.యం హైస్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత వివిధ కళారూప ఖండాలు తయారు చేయించి ప్రస్తుత సమాజంలో వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయాలు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చేతివృత్తులు కులవృత్తులు మన దేశంలో అనాది నుండి ఎంతో జీవనోపాధి కల్పిస్తున్నాయని. ఇటీవల కాలంలో చేతివృత్తుల చేతులు విరిగినాయో నా పల్లెల్లోనా అని ఓ సినిగేయ రచయిత మాయమవుతున్న ఇటువంటి కళానైపుణ్యాల గురించి ఆవేదన వ్యక్తం చేయడం వెనుక వాస్తవ పరిస్థితులు ఉన్నాయని అందుకోసం రేపటి సమాజానికి ఇటువంటి




కార్యక్రమాలు నాంది పలుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్ల తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 41 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

### ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

### పరకాల సిఐ క్రాంతి కుమార్

పరకాల, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ సూర్య, 10 లక్షల విలువ గల 41 కేజీల ఎండు గంజాయిని ఒరిస్సా నుండి ముంబైకి తీసుక వెళ్లున్న గంజాయి స్మగ్లర్ల ను మంగళవారం పరకాలలో పోలీసులు పట్టుకొని 41 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు గంజాయి స్మగ్లర్ల ను అరెస్ట్ చేసినట్ల పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. సిఐ క్రాంతి కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ పోలీసుల సమా చారం మేరకు సిఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పరకాల ఎస్సై శివకృష్ణ పోలీస్ సిబ్బంది తో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒరి స్సా రాష్ట్రం గొలబంద బలేశ్వరం జిల్లా కు చెందిన ప్రేమందా దాస్, అతనిబామ్మర్ది సౌమ్య రంజన్ రౌత్ లు అనుమానస్పదంగా కనిపించారు. వారి వివరాలు అడిగి వారి వద్ద ఉన్న నాలుగు బ్యాగులలో ఏమున్నాయని



ప్రశ్నించగా అనుమానంతో భయంతో వారు గంజాయి ఉందని చెప్పి నట్లు తెలిపారు. బ్యాగు లను తనిఖీ చేయగా బ్యాగులలో ఉన్న 41 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 10 లక్షల 27వేల 250 అని అన్నారు. కేసు నమోదు చేసుకొని వారిని అరెస్ట్ చేసినట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.





# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య ): రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయితీ, ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ ,తదితర అంశాలపై మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 482 గ్రామపంచాయతీలు, (4110 ) వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ,వార్డు పోలింగ్ బూత్ లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు.జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై రెండు రోజులు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి వివరాలను సేకరిస్తామన్నారు, అలాగే జిల్లాలోని 193 ఎంపీటీసీల స్థానాల వివరాల గురించి చర్చించారు, ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూలు ప్రకారము జిల్లాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సిపిఐ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపరెంటెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో గ్రామ స్థాయిలో అభివృద్ధి



## జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హసన్పర్తి, ఫిబ్రవరి 04 , మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసి లో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్





అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగమించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.



### వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో

# నిరంతరాయ విద్యుత్ సరఫరా

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ సూర్య: రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పిడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేం దుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుప త్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్ర మంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి , ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యాను వల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో, జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో ఎన్పిడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ ఎం ఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య ):పక్కా ప్రణాళికతో జిల్లాలో నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు.జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామపంచాయతీ,ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు, అంగన్ వాడి,ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులి పురుగు మందులను పంపిణీ చేయాలని అన్నారు, అందుకోసం ముందస్తుగా ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సమాచారం అందించి వారు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అందరికీ అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర వహించాలని అన్నారు, నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం, ప్రయోజనం ఎంత, నులిపురుగుల నిర్మూలన, సక్రమన యొక్క వ్యాప్తిని నియంత్రించుటకు, మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వేయాలి, అనే పద్ధతులపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు,మాత్రలు వేసుకున్న వారి వివరాలు, ఇంకా మాత్రలు వేసుకొని, వారి వివరాలు ఆ నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారికి మాత్రలు అందించాలన్నారు, ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు.అందుకోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు, ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత ప్రాథమిక వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో యు జీ డి (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) డిపిఆర్ రూపకల్పనపై కన్సల్టెంట్ ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిధి లోకి వచ్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని డి పి ఆర్ తయారు చేయాలని తెలిపారు. 66 డివిజన్ లలో గల ఎస్ టి పి లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాటి సమాచారం పొందుపరచి త్వరిత గతిన డి పి ఆర్ తయారు చేసి అందజేయాలని కన్సల్టెంట్ ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. సమావేశంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఈ ఈ లు రవికుమార్ ,శ్రీనివాస్ సంతోష్ బాబు, మహేందర్ కన్సల్టెంట్ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 04 ,మేజర్ న్యూస్ సూర్య: ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో





రాథోడ్ రమేష్ , ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి ,ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## వెంకటాపురం సిడిపిఓ ఆత్మహత్యాయత్నం



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 4 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం సిడిపిఓ ధనలక్ష్మి మంగళవారం ఉదయం కత్తితో చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. పాలు తీసుకువచ్చిన కార్ డ్రైవర్ ఇంట్లో స్పృహ తప్పి ఉండడం చూసి ఉటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తనపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో సస్పెండ్ చేశారని మనస్థాపానికి గురై ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు తెలిసింది. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



గోవిందరావుపేట, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో జవహర్ రెడ్డి ఆధ్వ ర్యంలో రాజకీయ పార్టీ నేతలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా గ్రామపంచా యతీలో యందు ఓటర్ జాబితాలను ప్రచురించిన దానిపై సలహాలు, సూచనలు అభ్యంతరాలు స్వీకరించుటకు ఆల్ రిజిస్టర్ పొలిటికల్ పార్టీస్ అధ్యక్ష కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలను సూచనలను అందజేశారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ నేతలతో పాటు తాసిల్దార్ సృజన్ కుమార్, పసర స్టేషన్ హౌస్ అధికారి అచ్చ కమలాకర్, ఇన్చార్జి ఎంపిఓ శరత్ బాబు గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

హనుమకొండ, ఫిబ్రవరి 04 ,మేజర్ న్యూస్ సూర్య: క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి సినీనటి గౌతమి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు నిర్వహించిన వాక్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గ్రామీణ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కాన్సర్ని తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని ఎంపీ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వస్తే పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ చికిత్సకు, మందులకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యపానం, ధూమపానం, జంకు ఫుడ్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ బారిన పడినవారు భయపడాల్సిన పనిలేదని,






ధైర్యంతో క్యాన్సర్ జయించవచ్చని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో మొదటి సారిగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. కార్యక్రమంలో ప్రతి మా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ హరిణి, ప్రతిమ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ రమేష్, మరియు డైరెక్టర్లు డాక్టర్ ప్రతీక్, డాక్టర్ రాహుల్, డా.అవినాష్ , వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# యథేచ్ఛగా అక్రమ ఇసుక మట్టిరవాణా పట్టించుకోని అధికారులు

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 4 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పెద్ద పాయ నుండి రాచపల్లి పంచాయతీ నుండి యథేచ్ఛగా అక్రమ ఇసుక మట్టి రవాణా కొనసాగుతుంది. సంబంధిత అధికారులు ఇసుక మట్టిరవాణాపై నిఘా పెట్టకపోవడంతో ఇదే అదునుగా అక్రమ ఇసుకను మట్టిని రవాణా చేస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారుల అండదండలతోనే అక్రమ ఇసుక మట్టి రవాణా కొనసాగుతుందని గ్రామస్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పై స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మట్టివ్యాపారం లాభసాటిగా ఉండడంతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారు. పగలు, రాత్రులు తేడా లేకుండా పదుల





సంఖ్యలో అక్రమ ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారు.అక్రమ ఇసుక మట్టి రవాణా ఇలాగే కొనసాగితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత ఏర్పడే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు బహిరం గంగా చర్చించుకుంటున్నారు. మండలంలో పెద్ద పాయ నుండి రాచపల్లి నుండి చుట్టుపక్క గ్రామాలకు రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల సాయంతో అక్రమ ఇసుక మట్టి రవాణా కొనసాగుతుంది. ఇతర మండలాలకు, గ్రామాలకు సైతం అక్రమ రవాణా చేస్తున్నారని గ్రామ ప్రజలుఆ రోపి స్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక మట్టి రవాణాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి

# ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 04 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ అన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిందని, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ను ఈ నెల 3న విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని వెల్లడించారు.ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు జిల్లా నోడల్ అధికారులను నియమించినట్లు వివరించారు. అలాగే అన్ని పార్టీల ప్రచారాలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రచార సమావేశాల్లో ధ్వని నియంత్రణకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారం 45 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దం చేయరాదని, ఊదెడుకొమ్ము వంటి స్పీకర్లను ఉపయోగించరాదని, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదులు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెద్ద శబ్దాల పరికరాలను వినియోగించరాదని సూచించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చెల్లింపు వార్తల నివారణకు ప్రత్యేకంగా జిల్లా మీడియా ధృవీకరణ పర్యవేక్షణ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా సాగేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎఫ్ఎస్టీ, ఎంసీసీ, స్పెషల్ వీడియో బృందాలను నియమించామని, వీటి పర్యవేక్షణ బాధ్యత సంబంధిత తహసీల్దార్లదని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, ప్రచార సామగ్రి, ఛాయాప్రతులు, సమావేశాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం (995) మంది ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బంది, రాజకీయ పార్టీ ప్రతినిధులుగా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, టీడీపీ పార్టీ ప్రతినిధి అజయ్ కుమార్, భాజపా పార్టీ ప్రతినిధి ఏ. విజయ్ భాస్కర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.







# కాళేశ్వరం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలి

### కుంభాభిషేకం సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7 నుండి 9వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు, బస్టాండ్ వద్ద ఉన్న దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కుంభాభిషేకం జరుగు (3) రోజులు ప్రధాన ఘాట్ వీఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరముగా ఉన్నగుంతలను పూడ్చాలని సూచించారు. 7 నుండి 9 వరకు 3 రోజులు అత్యవసర వైద్య సేవలు నిమిత్తం అన్ని సదుపాయాలతో కూడిన మెడికల్ క్యాంపు పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ముందు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద దేవస్థాన ప్రాంగణంలో భక్తులకు మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాలు కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ వెనుక భాగంలో గల మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ 3 రోజులు శాంతి భద్రతల నిర్వహణ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేక కార్యక్రమానికి పీఠాధిపతులు, వేద పండితులు, విఐపిలు గోపురాల పైకి ప్రధాన దేవాలయం పైకి వెళ్లాల్సి ఉందని ఆ సమయంలో రద్దీ తో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మత్స్య శాఖ ద్వారా గోదావరినది వద్ద 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరికల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏ ఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఏ మల్హూర్ నాయక్, వైద్యాధికారి డా మధు సూధన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ నిర్భహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏర్పాట్లు ను అడిగి తెలుసుకుని, ప్రిన్సిపల్ సెక్రెటరీ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉచిత అన్నదానం వద్ద భకుల రద్దీ నియంత్రణకు క్యూ పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

ఎలక్కతుర్తి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ సూర్య: వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి నెల దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి నిర్ధరణ పరీక్షలు నిర్వహించాలన్నారు.

పరీక్షల ద్వారా గుర్తించిన బిపి, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా



ఉందన్నారు. సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం, మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియ అనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందని, నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100 శాతం స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ షుగర్ నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటి వరకు ఎంతమందికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మిగతా వారికి కూడా పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బిపి, షుగర్ భారీన పడిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల న్నారు. బీపీ, షుగర్ లకు దీర్ఘకాలంగా మందులు వాడాల్సి వస్తుంటుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న మందులను వారికి ఏఎన్ఎంలు, ఆశాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్

# ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 04 ,మేజర్ న్యూస్ సూర్య: భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోజూవారీ భూరికార్డులకు సంబంధించిన పహాణీల డిజిటలైజేషన్ విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా వేగవంతం చేయాలని, సమగ్రంగా సరైన





విధంగా డిజిటైజ్ చేయాలని ఆదేశించారు.అనంతరం అదే మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు.ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన రెండవ అనుబంధ ఓటరు జాబితాలో నమోదైన, నమోదు కాని ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి వాటిని ఎలాంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



జనగాం అర్బన్, ఫిబ్రవరి 04 ,మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు పరిశీలించారు.భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జనగాం ఆర్డీవో గోపిరాం, హుస్సేన్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## 39వ బెటాలియన్ సిఆర్పిఎఫ్ క్యాంపు ఆధ్వర్యంలో

# స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ పూర్తి





### ఏ.ఎస్.పి శివం ఉపాధ్యాయ, 39వ బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్ శ్రీవాస్తవ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేత

ఏటూరునాగారం. ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య : ఏటూర్ నాగారం మండల కేంద్రంలో 39వ బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ ఆధ్వర్యంలో ఎటూర్ నాగారం సబ్ డివిజన్ పరిధిలోని గిరిజన ప్రజలకు జనవరి 8వ తేదీ నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో టైలరింగ్ డ్రైవింగ్ అన్య పరిశ్రమలపై ట్రైనింగ్ నిర్వహించగా మంగళవారం రోజున ముగింపు పూర్తి గాక శిక్షణ పొందిన వారికి ఏ.ఎస్పీ. శివం ఉపాధ్యాయ కమాండెంట్ ప్రశాంత్ కుమార్ శ్రీ వాస్తవ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఎస్. పి.శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ గిరిజనప్రాంత ప్రజలు స్వతగా జీవితం గడుపుటకు విభిన్న పరిశ్రమలలో 39వ సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం ఎంతో శుభపరిణామామని వారు అన్నారు. సిఆర్పిఎఫ్ కమాండెట్ మాట్లాడుతూ ప్రశాంత్ కుమార్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే సిఆర్పిఎఫ్ లక్షణమని శిక్షణ పొందిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చైల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వేంకటేశ్వర రావు



వాజేడు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: :చైల్ ఫర్ ఇండియా అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో చైల్ లిట్రసి సెంటర్ ని నాగారం ప్రాథమిక పాఠశాలలో తేజావత్ వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఆట వస్తువులు, విద్యా బోధనకు అవసరమయ్యే అదనపు పాఠ్యపుస్తకాలను చైల్ ఫర్ ఇండియా ప్రతిని. దులు అందించేశారు. ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడి యన్స్ వారి సహకారంతో పనిచేసే చైల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులను ఎం ఈ ఓ అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం సంస్థ రెండు సంవత్సరాల గాను ఉపాధ్యాయులకు సహాయంగా ఒక వాలంటీర్ను నియమించడం చాలా సంతోషం అన్నారు. మండలంలో ఇలాంటి విద్యాఅభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని సంస్థ ప్రతినిధుల కి ఎంఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ ఫీల్ ఆఫీసర్ ఎన్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు మనోజ్ శిరీష పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ ఫోటోలకు పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



వాజేడు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో వాజేడు మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025-26 కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజుగారు ,సొసైటీ డైరెక్టర్ కుర్సం క్రిష్ణమూర్తిగారు ,యాలం.సుబ్బయ్యగారు ,సంద్ర సోమరాజుగారు ,కందుల నిఖిల్ గారు తదితరులు పాల్గొన్నారు

## 150 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్న పోలీసులు

వాజేడు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణ ప్రసాద్ విశ్వసనీయ సమాచారం మేరకు నిషేధిత నాటు సారాను పట్టుకున్నారు స్థానిక ఎస్సై ఇచ్చిన కథనం ప్రకారం అయ్యవారిపేట గ్రామానికి చెందిన జనగాం వెంకటరమణ ప్రభుత్వ నిషేధిత గుడుంబా విక్రయిస్తున్నట్టుగా , విక్రయిస్తున్న గుడుంబా సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్ కానిస్టేబుల్ సత్యాన్వేష్, నరేష్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ములుగు ఎస్ఐ

ములుగు రూరల్, ఫిబ్రవరి 4 ( మేజర్ న్యూస్ సూర్య) ; రోడ్డు ప్రమాదల నియంత్రణకోసం ములుగు ఏఎస్పీ సూచనలతో ములుగు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జంగాలపల్లి క్రాస్ వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేశారు. జాతీయ రహదారి 163 డివైడర్ పై ఉన్న ఐరన్ బారికేడ్ లవద్ద చెట్లు ఉండడంతో యుటర్న్ తీసుకునే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో జంగాలపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో వాటిని తొలగించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను ప్రజలకు వివరించరు. మద్యం సేవించి వాహనాలు నడుపడం ద్వారా మత్తులో వాహనాలపై అదుపు కోల్పోయి ప్రమాదాలు జురుగుతాయని, అదే విధంగా అతివేగంగా వాహనాలు నడుపడం, రాంగ్ సైడ్ లో వాహనాలు నడుపడం ప్రమాదాలకు దారితీస్తాయని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ చట్టవిరుద్ధమని, అలా చేస్తే జైలుకు వెళ్ళాల్సి వస్తుందని, ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని వాహన దారులకు, ప్రజలకు ఎస్సై వెంకటేశ్వర్ రావు ట్రాఫిక్ నియమాలను వివరించారు. అదే విధంగా ఇంచర్ల గ్రామ ప్రజలకు సిసి కెమెరాల వినియోగంపై అవగాహణ కల్పించారు. గ్రామస్తులంతా కలిసి కమ్యూనిటీ





సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాలు, పోలీసు సిబ్బంది తదుతురులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ ను రద్దు చేయాలని అనడం

# రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లే

### తీన్మార్ మల్లన్న అన్ని వర్గాల ఓట్లతో గెలిచి అహంకారంతో మాట్లాడడం సిగ్గుచేటు



పరకాల, ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ , సూర్య: తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేయాలని, అగ్ర వర్ణ పేదల రిజర్వేషన్ ను రద్దు చేయాలని అనడం రాజ్యాంగాన్ని అవమాన పరచడమేనని ఓ. సి సంఘాల నాయకులు కొలుగూరీ రాజేశ్వర్ రావు ,మాడుగుల పాపి రెడ్డి, గందే వెంకన్న, కొక్కిరాల సంపత్ రావు, బళ్ళు రమేష్ , ఎక్కడి రమేష్ లు అన్నారు. ఓ.సి సంఘాల మీద శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న వ్యక్తి గత దూషణలు విచారకరం అని ఓసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పరకాల పట్టణం లోని అమరధామంలో జరిగిన ఓసీ సంఘాల అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూహన్మకొండ లో జరిగిన బి.సి కుల సంఘాల సమావేశం లో తీన్మార్ మల్లన్న ఓ.సి ప్రజలను పరుష పదజాలతో దూషించడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని ఓ.సి సంఘాల నాయకులు ముక్త కంఠంలో ఖండించారు. చట్ట సభలకు అన్ని వర్గాల ఓట్లతో గెలిచి అహంకారం తో నోటికి వచ్చినట్లు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. ఓ.సి లోని నిరుపేదలకు లబ్ధి చేకూర్చేలా ప్రధాని నరేంద్ర మోడీ 2019 లో అగ్ర వర్ణ పేదల కు పది శాతం రిజర్వేషన్ కల్పించారని ఎంతో మందికి దీని వల్ల లాభం జరిగిందని తెలిపారు. స్వాక్షాత్తు సుప్రీంకోర్టు కూడా అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించాలని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. కొంత మంది తరచుగా ప్రతీ సభలో రెడ్లను,వెలమ మిగతా సామాజిక వర్గాలను



టార్గెట్ చేస్తూ స్వంత బాషలో మాట్లాడడం వల్ల ఓ.సి ల ఆత్మ గౌరవం దెబ్బతినేల వ్యవహరిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తూ ఉన్నారని అన్నారు.గతం లో ఓ.సి సంఘాల సమావేశాలు ఎన్నో జరిగాయని ఎప్పుడు కూడా వేరే వర్గాలను చులకన చేసి మాట్లాడ లేదని, ఇప్పుడు బి.సి సామాజిక వర్గాల నేతలు తమ అక్కసు ను అగ్ర వర్ణ ప్రజల మీద వెళ్ల గక్కడం సమంజసం కాదు అని వారు అన్నారు. రెడ్లు,వెలమలు ఇక్కడి వారు కాదని అనడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ప్రతి గ్రామంలో అగ్రవర్ణాలు అన్ని కులాలతో సంబంధం కలిగి ఉండి స్నేహ పూర్వకంగా మసులు కుంటున్నారని అయినా కూడా వ్యక్తిగతంగా ఓసి కులాల మీద వివిధ సందర్భాల్లో తీన్మార్ మల్లన్న వారి సభ్యులు అసత్య ఆరోపణలు చేయడం తగదు అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి కులానికి సభలు సమావేశాలు పెట్టుకునే హక్కు ఉందని ఆ సమావేశాలలో ఏ కులాన్ని కూడా కించపరచవద్దని తెలిసిన పనిగట్టుకుని నిందిస్తూ మాట్లాడడం వారి సంస్కారానికి నిదర్శనం అని అన్నారు. ఇకనైనా కొంతమంది వ్యక్తులు ఓసి కులాల గురించి తక్కువ చేసి మాట్లాడకూడదని హితువు పలికారు. సమావేశంలో మంజీర రవీందర్ రెడ్డి, కేసిరెడ్డి మహేందర్ రెడ్డి,బూచి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల మహేందర్ రెడ్డి, రమేష్,విక్రమ్ రెడ్డి,రవీందర్ పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్న డౌన్ డౌన్ అని వెంటనే వారు శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్న ఓ సి సమాజానికి క్షమా పనలు చెప్పాలని కోరారు.

---

# జనరంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన బిజెపి ప్రభుత్వం

### బిజెపి మండల శాఖ అధ్యక్షులు నవీన్ రావు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



గణపురం ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: నరేంద్ర మోడీ సారిధ్యం లోని బిజెపి ప్రభుత్వం జనరంజకమైన బడ్జెట్ను ప్రవేశపెట్టిందని బిజెపి గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు. మంగళవారం. గణపురం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం 2025-26 కు గాను పార్లమెంట్ లొ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సందర్భంగా ప్రధాని మోడీ చెప్పిన పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నవీన్ రావ్ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని ఆయన అన్నారు. బడ్జెట్ రూపొందించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, బొద్దుల మొగిలి, దుగ్గిషెట్టి పూర్ణ చందర్,బిజెపి మహిళ నాయకురాలు బోల్లం అరుణ, బూత్ కమిటీ అధ్యక్షులు, పెండ్యాల శ్రీకాంత్,తుమ్మల నరేష్, మండల నాయకులు ఆకుల శ్రీనివాస్ డాకురి కృష్ణ రెడ్డి,సోషల్ మీడియా ఇంచర్జ్ కాసెట్టి. సాయి పటేల్,వేముల రమేష్,కుకట్ల నరేందర్, కంకణాల వంశీ,రేపకా సంతోష్,తుమ్మల నరేష్, భూక్యా హరిలాల్, తూముల శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలి

### - డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్ రావు

ములుగురూరల్, ఫిబ్రవరి 4( మేజర్ న్యూస్ సూర్య ) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేసి ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించేలా కృషి చేయాలని జిల్లా వైద ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు సూచించారు. ఆశా డే సందర్భంగా ములుగు జిల్లా కార్యాలయంలో రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధిలోని ఆశా, ఆరోగ్య కార్యకరత్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేస్తూ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న ఆందోళనలు, అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు కృషి చేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ మాతా శిశు సంరక్షణ, పోషకాహార





కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12వారాల లోపు చేయించి నాలుగు వైద్య పరీక్షలను చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు అయ్యేటట్లు పనిచేయాలన్నారు. ఈనెల చివరి వరకు అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలను 100శాతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, రాయిని గూడెం పీహెచ్‌సీ అధికారి డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ అన్వేష్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పూర్ణ, సంపత్ రావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగిన పోలీస్ క్రీడలు

### పోటీపడ్డ జ్యుడిషరి వర్సెస్ జెన్ కో జట్లు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్: జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాటు చేయగాపోలీసు క్రీడలు ఉత్కంఠ గా ఉత్సాహంగా జరిగాయి. జ్యుడిషరి వర్సెస్ జెన్ కో కు జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు, ఎస్పి శ్రీ కిరణ్ ఖరే , జెన్ కో చీఫ్ ఇంజనీర్ ప్రకాశ్, న్యాయ మూర్తులు, జయరాం రెడ్డి, రామ చంద్ర రావు, అఖిల, లుపాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. రెండవ రోజు ప్రశాంతంగా క్రీడలు కొనసాగాయి.



## బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి



### దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

### కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి

### బిజేపి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్

రాయపర్తి, ఫిబ్రవరి 4(మేజర్ న్యూస్ సూర్య):కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రగతిని మార్చే అద్భుత మైన బడ్జెట్ అని అన్నారు.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం అన్నారు.తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ అన్నారు.తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చని అన్నారు.గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్,తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం ఉంటుందని,కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పై విపక్షాలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు.కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, బిజెపి మండల నాయకులు నిమ్మల అనిల్, మునావత్ బద్రు,మందపురి రాజు, గారే అశోక్,రాజశేఖర్, సురేష్,రమేష్,వెంకన్న,సందీప్,రసాల రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# కుంభాభిషేకం వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



కాళేశ్వరం ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరంలో తేదీ 7 నుండి 9 వరకు జరుగు మహా కుంభాభిషేకం యొక్క వాల్ పోస్టర్స్ ను మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మరియు కమీషనర్ ఈ. శ్రీధర్ ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కమీషనర్ ఎం,రామకృష్ణా రావు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఉప ప్రధానార్చకులు పనకంటే ఫణింద్ర శర్మ పాల్గొన్నారు. అనంతరం దేవాదాయశాఖ అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగినది.





## పుల్లూరి కుటుంబానికి పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పర్వతగిరి (ఫిబ్రవరి 4) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలానికి చెందిన పుల్లూరి సారయ్య సమ్మయ్యల తల్లి ఎల్లమ్మ అకాల మరణం చెందినారు. వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అయినవోలు దేవస్థానం కమిటీ సభ్యులు దారం పూర్ణచందర్ మండల నాయకులు రామచంద్రు పిన్నింటి సునీల్ రావు జులపెల్లి సురేందర్రావు జుల్లపెల్లి గంగాధర్ రావు కంటెం సుధాకర్ తదితరులు పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



కాళేశ్వరం ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని మహాదేవపూర్ మండల్ విద్యుత్ అధికారి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం పెద్దంపేట సూరారం సబ్ స్టేషన్ పరిధిలోని 33 కెవి లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మ.ధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారు లుగమనించి సహకరించాలని కోరారు.

## పుల్లూరి కుటుంబానికి బొంపల్లి దేవేందర్రావు పరామర్శ



పర్వతగిరి (ఫిబ్రవరి 4 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని పుల్లూరి దిలీప్ గౌడ్ నానమ్మ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు మంగళవారం పరామర్శించారు. పుల్లూరి ఎల్లమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుమారులు పుల్లూరి సమ్మయ్య, పుల్లూరి సారయ్య లను పరామర్శించి ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులైన రంజిత్, రాజు, కర్ణాకర్, రజినీకాంత్ లకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శాంతి రతన్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బిల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు,సోమారం మాజీ సర్పంచ్ వంగాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘువులు, నారాయణపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బాబు, రంగు వెంకన్న బోట్ల కనకరాజు, పిట్టల రంజిత్, అఖిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్కలో ఘనంగా రథసప్తమి పూజలు



వరంగల్ లీగల్: ఫిబ్రవరి 4 :మేజర్ న్యూస్ (సూర్య): ఖాజీపేట్ స్వయంభు శ్రీ శ్వేతార్క ముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో రసప్తమి సందర్భంగా మంగళవారం స్వామికి విశేష పూజలు అభిషేకాలు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో హరికృష్ణ స్వామి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రవి ,భక్తులు తదితరులు హాజరయ్యారు.



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కడారి ప్రభాస్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య):ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కడారి ప్రభాస్ నియమితులయ్యారు. మండలంలోని ముల్కనూరులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే 'వేల గొంతులు లక్ష డప్పుల' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, గజ్జల వెంకటస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, కనకం రాజ్ కుమార్, దిలీప్ ,రమేష్ గజ్జల రవీందర్ తదితరులు ఉన్నారు.

## అవగాహనతోనే క్యాన్సర్ దూరం

### వైద్యులు డా. రెహమాన్, డా. రుబీనా



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య):క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. రెహమాన్, డా. రుబీనా సూచించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముల్కనూర్ ఏకేవీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ గూర్చి వివరించారు.వైద్యులు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం మారుతున్న ఆహారపు అలవాట్లు జీవనశైలిలో మార్పు, వ్యసనాలకు అలవాటు పడి క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. తొలి దశలోనే గుర్తించి ఆందోళన చెందకుండా చికిత్స చేయించుకుంటే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. సరైన సమయంలో గుర్తించకపోవడం, సరైన చికిత్స చేయించుకోకపోవడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీలకు శిశువులకు100శాతం పరీక్షలు

### ప్రాథమికఆరోగ్య కేంద్రంలో అందించాలి

### -డి ఎం హెచ్ ఓ మురళీధర్



నెల్లికుదురు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్(సూర్య) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్త్రీలకు శిశువులకు పరీక్షలు ఆధునిక ఆరోగ్య కేంద్రంనూటికి నూరు శాతం అందేలా చూడాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ మురళీధర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఆషా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించి,రికార్డులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ కార్యక్రమాలు,వైద్యశాలలో ప్రసూతికేసులు శిశువులకు టీకాలు,టీబి,లేప్రసే,గర్భిణీ స్త్రీల పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థాయిలో చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు శారద,రమ్య,సిహెచ్ శాంతమ్మ,ఇన్చార్జి డిపి హెచ్ ఎన్ ఓ మంగమ్మ,పి హెచ్ ఎన్ రజిని,సూపర్వైజర్లు వసంత,షాహిన్,ఏఎన్ఎం లు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తాం..





### సుమారు 200 కేజీల ప్లాస్టిక్ కవర్లను పట్టుకొని సీజ్ చేశారు

### ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తాం

### మన్సిపల్ కమిషనర్ నోముల రవీందర్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్(సూర్య):మన్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఆదేశాల మేరకు మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపల్ అధికారులు సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. పలు షాపుల్లో మున్సిపల్ అధికారులు సిబ్బంది దాడులు నిర్వహించారు. నిత్యం ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపాలిటీ తరపున దాడులు చేస్తామని తెలిపారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని కోరారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టి ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు



తొర్రూర్ ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య) టీచర్స్ క్లబ్ తొర్రూర్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ చిల్లంచర్ల పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించి పాఠశాల విద్యార్థులకు సుమారు 3000 విలువగల పరీక్ష సామాగ్రి %ం% స్నాక్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ చిల్లంచర్ల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ నిర్వాహకులు సేవే పరమావధిగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు క్యాన్సర్ డే గురించి అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే పరీక్ష సామాగ్రిని అందించినందుకు టీచర్స్ క్లబ్ సేవలు, మరువలేనివి అన్నారు., ప్రభుత్వ పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను సమాజంలో ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అదేవిధంగా, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం టీచర్స్ క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తుందని, ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పలు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ %ం% పరీక్ష సామాగ్రి అందజేశామని, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకై టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందని అన్నారు . ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి టీచర్స్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.టీచర్స్ క్లబ్ బహుకరించిన పరీక్ష సామాగ్రినీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం టీచర్స్ క్లబ్ వారు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను గుర్తించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నీ %ం% స్నాక్స్ అందించి ప్రపంచ క్యాన్సర్ డే అవగాహన సదస్సును పాఠశాలలో ఏర్పాటు చేసినందుకు, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు టీచర్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు కొండం నరసింహారెడ్డి, రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హుంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్ , ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు స్వప్న, శ్యామల, అంగన్వాడి టీచర్ సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న చలో హైదరాబాద్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### - సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ సబ్ డివిజన్

### కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న



మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 16 వ తేదీన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న కోరారు.ఈ మేరకు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సాయన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాసామిక పద్ధతులను ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలని నిలవేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి పోడు భూములకు పట్టాలిస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని గెలిచిందని తర్వాత ఆదివాసులను ప్రజలను పట్టించుకోలేదు టిఆర్ఎస్ మాదిరిగానే నిర్లక్ష్య వైఖరి చేపట్టింది కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 16 న హైదరాబాదులో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సుకు పేద ప్రజలు ఆదివాసీలు దళిత ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాటోతు బిక్షపతి,మంగ్య, వెంకన్న,సుందర్,వెంకట్, రాము,లక్ష్మణ్,కేత్య,శ్రీను, దసురు,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**- గ్రామసభలు అవినీతిపై తీర్మానాల**

**తనిఖీ రికార్డులను పునః పరిశీలించాలి**

**- విచారణ కమిటీ వెంటనే విచారణ ప్రారంభించాలి:**

**ప్రజా సంఘాలు**

మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధి హామీ సామాజిక తనిఖీలో తప్పులు దొర్లాయని,అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసి,అతడికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బికేఎంయు మరిపెడ మండల బాధ్యులు మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రజాసంఘాల నాయకులతో కలిసి మరిపెడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మరిపెడ మండలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలు జనవరి 27న నీలికుర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నీలి కుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ పై అవినీతి ఆరోపణలు జరగగా సుమారుగా రూ.8 లక్షల రూపాయల అవినీతికి పాల్పడినట్లు గ్రామ సభలో అధికారులు ధ్రువీకరించారన్నారు. అయితే జనవరి 29 30వ తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఓ పిడి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సామాజిక తనిఖీలు రికార్డులు పరిశీలించి సుమారుగా రూ.1,22,000 మాత్రమే రికవరికీ రావటం ఆశ్చర్యంగా ఉందన్నారు.కానీ గ్రామస్థాయిలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన విషయంపై పలు పార్టీ సంఘాల సభ్యులు ప్రజాసంఘాలు ఫిర్యాదులు మేరకు విచారణ కమిటీకి ఆదేశించడం జరిగింది. విచారణ అధికారులైనటువంటి మండల ఎంపీడీవో వెంటనే విచారణ ప్రారంభించి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణకు వస్తే దానికి సంబంధించిన ఆధారాలు రికార్డులతో చూపిస్తామని మిగిలిన సొమ్ము కూడా రికవరీ చేసి భారీ అవినీతికి పాల్పడిన నీళ్లు అసిస్టెంట్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మరిపెడ మండలం బాధ్యులు బాణాల రాజన్న, ఏఐకేఎంఎస్ బాధ్యులు ఆలకుంట్ల సాయిలు, సిఐటియు నాయకులు ఎండి అబ్దుల్ రషీద్,తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు

**- విధుల్లో నిర్లక్ష్యం, సమయపాలన లో ఇష్టారాజ్యం**

**-జిల్లా అధికారి,డిఆర్ డిఓ,ఎంపిడిఓ వివరణ**

దంతాలపల్లి,ఫిబ్రవరి 4 (సూర్య న్యూస్): విధుల్లో నిర్లక్ష్యం చేయకూడదని ఓ పక్క జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇవేవీ పట్టనట్లు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ని ఉపాధి హామీ టెక్నీకల్ అసిస్టెంట్లు ముగ్గురు, సమయానికి రాకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. గతంములో11 గంటల వరకు రాకపోవడం ఎంపిడిఓ వివేక్ రామ్ కు తెలియజేసిన, ఆయన మాట వినకుండా,మంగళవారం కార్యాలయనికి టెక్నీకల్ అస్టెంట్లు హాజరు కాలేకపోతున్నారు. మంగళవారం ఉదయం 10 గంటల 40 నిమిషాలు దాటిన కార్యాలయంలో ఏ ఒక్కరు హాజరు కాకుండా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులకు



ఎంపీడీవో సిబ్బంది కోసం నిరీక్షిస్తున్నారు,జిల్లా డిఆర్ డిఓ,ఎంపీడీఓ వివేక్ రామ్,ను వివరణ కోరగా తగు చేర్యాలు తీసుకుంటామని తెలియజేసారు

# ఓటరు జాబితాలో సవరణలుంటే తెలపాలి

**ఓటరు జాబితాలో సవరణలుంటే తెలపాలి**

**- మండల వ్యాప్తంగా గ్రామాల వారీగా జాబితా సిద్ధం**

**- నూతన జీపీలతో కలిసి 48జీపీల లిస్టులు**

**- సవరణలకు 6వ తేదీ వరకు గడువు**

**- మరిపెడ ఎఫ్ఏసీ ఎంపీడీవో కనకదుర్గ**

మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):రానున్న గామ పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితాలను సిద్ధం చేశామని,ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు ఆయా పంచాయతీ కార్యదర్శుల వద్ద,జీపీ కార్యాలయాల్లో ఉంచామని మరిపెడ ఎఫ్ఏసీ ఎంపీడీవో కనకదుర్గ స్పష్టం చేశారు.మంగళవారం మండలంలోని ఆల్ పార్టీలతో ఆమె ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా,కొత్త,పాత సవరణలకు సంబంధించి ప్రజలు,పార్టీలు సరి చూసుకోవాలని,సవరణలు కరెకషన్లు ఉంటే 5వ తేదీ సాయంత్రం వరకు అధికారులకు తెలియజేయాలన్నారు. మరిపెడ మండలానికి సంబంధించి నూతనంగా ఏర్పాటైన జీపీలు 4తో కలిపి మొత్తం 48జీపీల జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.మొత్తం మరిపెడ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 47,081ఓట్లు ఉన్నట్లు తెలిపారు.6వ తేదీ అనంతరం సవరణలు పూర్తి చేసి



తుది జాబితాలను గ్రామాలకు తెలియజేయటం జరుగుతుందన్నారు.అన్ని పార్టీలకు చెందిన వారు ఓటరు జాబితాలను సరి చూసుకోవాలని, గడువులోగా సవరణలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమ్లాల్,సూపర్ వైజర్ యాకుబ్,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,సీపీఎం నాయకుడు బాణాల రాజన్న, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**

**- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రం దహనం**




మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదని,బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని బడ్జెట్ ఉందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యాదర్శి దుండి వీరన్న అన్నారు.సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎలాంటి ప్రసంగం,పథకం లేదని నిరసనగా మంగళవారం స్థానిక మరిపెడ గాంధీజీ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాన్ని దహనం చేశారు.అనంతరం దుండి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు,రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు. రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు,అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటా యించారని సాదుల శ్రీనివాస్ వివరించారు.వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు.ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా,ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న, పసుపులేటి పుష్పాక, ముత్తయ్య,యాదగిరి,బండ వీరస్వామి,సురబోయిన, బిక్షం,కామిండ్ల వెంకన్న, సుంకర వెంకన్న,శ్రీను,కొమ్ము శ్రీరాములు,గంట భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల నుండి అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**బితోట శ్రీనాథ్, ఇనుగుర్తి డిప్యూటీ తాహశీల్దార్.**



ఇనుగుర్తి, ఫిబ్రవరి 04 మేజర్, న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం ఇనుగుర్తి మండల డిప్యూటీ తాహశీల్దార్ తోట శ్రీనాథ్ మండలంలోని వివిధ మీసేవ సెంటర్ల నిర్వాహకులతో తాహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ సెంటర్ల నిర్వహకులు వినియోగదారుల నుండి నిర్దేశించిన చార్జీల కంటే ఎక్కువ వసూలు చేసి ప్రజలను ఇబ్బంది పెడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా కులం,ఆదాయం,నివాసం మరియు ఇతర ధ్రువపత్రాలు ఆన్లైన్ లో నమోదు చేసే క్రమంలో సరైన ధ్రువపత్రాలు ఉంటేనే నమోదు చేయాలని లేనియెడల తాహశీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుజ్జునూరి శరత్,దర్శనం వీరన్న,మలిశెట్టి మహేష్ లు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ వైద్య సేవలు అందాలన్నదే మాలక్ష్యం

### డాక్టర్ గటిక రంజిత్ కుమార్

### నిర్మలహాస్పిటల్ ఆధ్వర్యంలోఉచితవైద్యశిబిరం....



నెల్లికుదురు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని చుట్టుపక్క గ్రామాలలో ప్రతి ఒక్కరికి మా వైద్య సేవలు అందాలన్నదేలక్ష్యం అని నిర్మల సర్జికల్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ రంజిత్ కుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని బడి తండాలోడాక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.వైద్య శిబిరంలోప్రముఖ స్త్రీ,ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ గొట్టిముక్కుల రశ్మిత రెడ్డి,డాక్టర్ బింగి శృతి లపర్యవేక్షణలో ప్రజలకుపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూవైద్య శిబిరానికి తండాలోని గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు.గిరిజనులకు పెద్దగాఆరోగ్య సమస్యలు ఉంటేనిర్మల హాస్పిటల్లోపరిష్కరిస్తామని సూచించినట్లుతెలిపారు.కార్యక్రమంలోఆస్పత్రి పిఆర్ఓ బత్తిని అనిల్ గౌడ్,మేనేజ్మెంట్ మూత్తినేని నారాయణ,హాస్పటల్ సిబ్బంది స్టాలిన్,శ్రీకాంత్, అఫీజా,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ వేడుకలో యాకాంతం దంపతులను

### సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు




నెల్లికుదురు ఫిబ్రవరి4 మేజర్ న్యూస్(సూర్య) గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీలోడ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఇనుగుర్తిమండలం చిన్ననాగారం గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యేడి యాకాంతం ఇటీవలె పదవి విరమణ పొందిన సందర్భంగామంగళవారం అన్నారం షరీఫ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డిపాల్గొని యాకాంతంశోభ దంపతులను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారి మనవరాలుకు ప్రథమజన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ1997 నుండి2024 వరకు ఆర్టీసీలో సేవలందించినందుకుప్రత్యేక అభినందనలు తెలిపారు. వారిరి టర్మెంట్ లో మిగిలిన జీవితాన్ని సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులుగొల్లపల్లిప్రభాకర్ గౌడ్,యువనాయకులు పృద్వి,పెరుమాండ్ల జగన్ గౌడ్,హరికృష్ణ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### 'గడ్డి విత్తనాల ఉత్పత్తి' పై వర్క్ షాప్




భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు మహిళా సహకార డెయిరీలో 'గడ్డి విత్తనాల ఉత్పత్తి' పై వర్క్ షాప్ నిర్వహించారు. డెయిరీ అధ్యక్షులు బుర్ర ధనశ్రీ అధ్యక్షతన, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గడ్డి విత్తనాల ఉత్పత్తిలో అధిక దిగుబడి సాధించడానికి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఫీల్డ్ విజిట్ లో భాగంగా విత్తన పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సైంటిస్టులు డా. హెచ్ఎస్ జాట్, డా. భూపేంద్ర కుమార్, సునీల్ కుమార్, సీడ్స్ ప్రొడక్షన్ అసిస్టెంట్ మేనేజర్ దీప బేనివాల్, రైతులు, డెయిరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భ్రూణ హత్యలు చేయరాదు.. డాక్టర్ ఎస్ గోపీనాథ్





ధర్మసాగర్ ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) లింగ నిర్ధారణ చేసుకొని భ్రూణ హత్యలకు పాల్పడితే చట్టరీత్యా నేరమని డాక్టర్ ఎస్ .గోపీనాథ్ అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి పిలుపుమేరకు నిర్వహించిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రి ప్రాంగణం నుండి మెయిన్ రోడ్ వరకు ర్యాలీ తీసిన అనంతరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారికి వివాహాలు చేయాలని తెలిపారు. నేటి సమాజంలో మగ పిల్లలకు సమానంగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఆడ మగ తేడా లేకుండా తల్లిదండ్రులు వారిని సమంగా చూస్తూ విద్యార్థులు నేర్పిస్తే మగవారికి తీసుకోకుండా అని రంగాల్లో ముందున్నారని అందుకు ఎంతోమంది సమాజంలో ఉదాహరణలుగా నిలుస్తారని చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని అలాంటి పరీక్షలు చేస్తున్నట్లయితే 1098కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్ తో పాటు భానోత్ నెహ్రూచంద్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ రామ్మోహన్, సులోచన, ప్రసన్నకుమారి సూపర్వైజర్లు నరేష్ కృష్ణమూర్తి సత్య ప్రకాష్ ,విద్య పతి, ఆస్పత్రి సిబ్బంది ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణకు అందరము కృషి చేయాలి






### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి4 మేజర్ న్యూస్(సూర్య) క్యాన్సర్ నివారణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో వైద్యాధికారులకు, సిబ్బందికి ప్రపంచ క్యాన్సర్ డే పై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడిన వారు ఆత్మస్థైర్యం తో ఉండాలని అన్నారు.క్యాన్సర్ వ్యాది అనేది ప్రాణాంతకం కాదని భయం పడవల్సిన అవసరం లేదన్నారు.డాక్టర్ల సూచనల మేరకు చికిత్స తీసుకుంటే సరిపోతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్,మోహన్ సింగ్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్ఓ సర్వేలెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### - ప్రజా అభ్యున్నతి బడ్జెట్ కేటాయింపులు చేసిన మోదికి ధన్యవాదాలు

### - బీజేపీ పై కాంగ్రెస్ విమర్శలు మానుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్



కమలాపూర్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్య మధ్య తరగతి ప్రజల అభ్యున్నతి కి పాటుపడేలా ఉందని కొనియాడారు. వేతన జీవులకు కూడా 12లక్షల వరకు టాక్స్ విధించకుండా వారికి భారం కాకుండా ఉండాలని బడ్జెట్ ను రూపొందించడం యావత్ దేశ ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. బడ్జెట్ పై అవగాహన లోపంతో కొందరు కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లా ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేయడం లేదని పథకాలను పైలట్ ప్రాజెక్టు పేరుతో కొసరు ఇచ్చి అసలు ఎగ్గొట్టడం కాంగ్రెస్ కు మంచిది కాదన్నారు. ఇకనైనా కాంగ్రెస్ వారి విధానాలు మార్చుకొని అభివృద్ధి కి పాటుపడాలన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన పోరు చేయకతప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ భూపతి, జెట్టి సారంగ పాణి, భోగి భిక్షపతి, ఆకాశ్, తూర్పటి భాస్కర్, బండి సురేష్, తాడెం రాజేందర్, పెండ్యాల తిరుపతి రెడ్డి, బుర్ర కుమారస్వామి, కనుకుంట్ల బ్రమ్మచారి, చెరిపెల్లి రతన్ కుమార్, పిట్టల సతీష్, చిట్టి సుందరయ్య, పోతి రెడ్డి శంకర్, మేడిపెల్లి రాజు, పులి సాంబయ్య, సాయి, గుర్రం సురేష్, బండి వినయ్ సాగర్, పుస్కూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**-సాధారణ ప్రసోవలను ప్రోత్సహించాలి**

**-సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**-ఘనంగా ఆశా డే కార్యక్రమం**

**-మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల పట్ల అవగాహన కల్పించాలి**



కురవి ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రోత్సహించాలని , సాధారణ ప్రసవనాలన్నీ కూడా గవర్నమెంట్ ఆసుపత్రిలోనే జరిగే విధంగా సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు కృషి చేయాలని, ప్రసవానంతర సేవలందించాలని మహబూబాబాద్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ప్రమీల ఆదేశించారు. మంగళవారం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమం లో ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారిని ప్రమీల మాట్లాడుతూ సూపర్ వైజర్ లు ,పారామెడికల్ సిబ్బంది ఆశాకార్యకర్తలు గ్రామాలలో ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యలు , వ్యాధి నిరోధక టీకాలు ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. జాతీయ స్థాయి లో నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, డాక్టర్ కరుణాకర్ , డాక్టర్ యశస్విని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భద్రమ్మ , యూ డి సి కుమార్ స్వామి పి హెచ్ ఎన్ శోభా , ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి హెల్త్ సూపర్వైజర్ ఏసు మణి , పారామెడికల్ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య ) ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు ఎస్ఐబి అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేములపల్లి గ్రామ శివారు పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నడి కూడా మండలం వరి కోల్ గ్రామానికి చెందిన దొగ్గెల జస్వంత్, దొగ్గెల వీరన్న, మేకల కార్తీక్, గడ్డం కిరణ్ లను పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ఎస్ఐ తెలిపారు.

## ఆపదలో నేస్తం..అంబులెన్స్



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య ) ఆపదలో నేస్తం అంబులెన్స్ అని 108 భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని, మొగుళ్ల పల్లి పీహెచ్సీలో ఆశ ఏ నేమ్స్ మీటింగ్స్ మెడికల్ ఆఫీసర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడినటువంటి 108 అంబులెన్స్ గురించిఏ విధంగా ఉపయోగించుకోవాలో దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి .అదేవిధంగా 108 సర్వీస్, 102 సర్వీస్, ,నియో నటల్ సేవలు %ఖీుూ%(పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారిని నాగరాణి, పి ఎస్ సి హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఆశా వర్కర్లు ఏఎన్ఎమ్స్ తో పాటు 108 స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శిలపాక రాజు ,బండి సురేష్, పైలట్ కటుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం తో క్యాన్సర్‌ను జయించవచ్చు




**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. భుజంగ రెడ్డి**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి4 మేజర్ న్యూస్(సూర్య)ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ మన దేశంలో వేగంగా వ్యాపిస్తోంది అన్నారు. ఇది తీవ్రమైన స్థాయికి చేరుకునేలోపే ప్రజల్లో అవగాహన పెంచాలి. గణాంకాల ప్రకారం, ప్రతి రోజు 1,600 మంది క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంవత్సరంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది భయంకరమైన వ్యాధి అయినా దాన్ని ప్రారంభ దశలో గుర్తిస్తే, అవగాహన, ధైర్యం, నమ్మకం, మరియు అందుబాటులో ఉన్న మెడిసిన్లు, చికిత్సలతో జయించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, శరీరంలో అసాధారణమైన కణవృద్ధి కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించి, ఈ మహమ్మారిని తరిమికొట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీకాంత్, వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, హరిణి, హాసిని, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ లక్ష డప్పులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్



కాజీపేట ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య) మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ లక్ష డప్పులు వేయ గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి మద్దతుగా బాపూజీ నగర్, సోమిడి, తిలక్ నగర్, వేలేరు, మల్లీ కుదుర్ల ప్రాంతాల మాదిగ ఉద్యమకారులకు కీర్తిశేషులు నార్లగిరి వెంకటయ్య-వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం డబ్బులను దానం చేసిన నార్లగిరి రామలింగం, నార్లగిరి రమేష్ మరియు కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమం మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదిగ ఉద్యమకారులకు డబ్బులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ నార్లగిరి వారి కుటుంబ సభ్యులు 7వ తారీఖున చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి డబ్బులను మాదిగ సోదరులకు అందించి ఉద్యమానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నాలగిరి రామలింగం, నార్లగిరి రమేష్, మొహమ్మద్ అఫ్జల్, శ్రీనివాస్, బొల్లా కుమార్, రవి, కుమ్మరి సాంబయ్య, ఆరూరి సాంబయ్య, మాతంగి నర్సింగ్, గొర్రె గోపాల్, గబ్బెట కరుణ్ (సిద్దు), కాలేశ్వరం శ్రీకాంత్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వర్గీకరణను అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కులాలు ఏకీభవిస్తున్నాయి... ఒక్క మాల కులస్తులు తప్ప :- గబ్బెట శ్రీనివాస్ మాదిగ




కాజీపేట ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య) మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాజీపేటలోని మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం అయినది ఈ సందర్భంగా ఎప్పటి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ 59 కులాల కోసం పోరాటం చేసి సాధించిన వర్గీకరణను కొందరు రాజకీయం చేస్తూ అడ్డుపడుతున్న సందర్భంలో మంద కృష్ణ మాదిగ చలో హైదరాబాద్ అనే కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి డప్పు సంకన పెట్టుకుని డాక్టర్లు, లాయర్లు, మేధావులు, ఉద్యోగస్తులు, విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఈ మహా ఉద్యమంలో పాల్గొని లక్ష డబ్బులు కార్యక్రమాన్ని ప్రపంచాలు మొత్తం తెలిసేలా విజయవంతం చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం న్యాయబద్ధమైనదని, అన్ని కులాలు వర్గాల వారు పూర్తి మద్దతు తెలియజేస్తూ ఈ న్యాయబద్ధమైన మహా ఉద్యమంలో పాల్గొంటున్నారని, అరుణోదయ సంస్కృత సారధి తెలంగాణ ప్రజా గొంతుక విమలక్క మన మాదిగల యుద్ధనౌక పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న పోరాటం న్యాయమైనదని, పూర్తి మద్దతు తెలియజేస్తూ లక్ష డప్పులలో దరువై... 1000 గొంతులలో గుంతై ఏబిసిడి వర్గీకరణ అమలు జరిగేదాకా పోరాటానికి ముందు ఉంటానని తెలియజేశారు. అనంతరం పసునూరి మనోహర్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డబ్బులు 1000 గొంతుల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని మాదిగల న్యాయమైన పోరాటం ఇది అని అన్నారు. ఈ విలేకరుల సమావేశానికి బొల్ల కుమార్, ఆరూరి సాంబయ్య, కుమ్మరి కోటిలింగం, మేకల రవీందర్, బరిగల వినయ్, సందల విజయ్ కుమార్, గాదెపాక రమేష్, ఇమ్మడి రవి, బొక్క స్వామి, బొడ్డు దేవయ్య, మాతంగి నరసింహ రావు, గడ్డం అశోక్ కుమార్, కాలేశ్వరం శ్రీకాంత్, రామగిరి శ్రీకాంత్, గబ్బెట కరుణ్, మేకల మల్లికార్జున్, పోగుల రాకేష్, గబ్బెట ఉపేందర్, సిరిపాక ప్రశాంత్, గొర్రె గోపాల్, కుమ్మరి ప్రతాప్,రామంచసారంగపాణి, నిమ్మ చింటూ హాజరయ్యారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.



హసన్పర్తి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ (సూర్య). కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హసన్ పర్తి దళితవాడలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమళ్ళ సుధీర్ మాట్లాడుతూ.. పిల్లలు మంచి క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల, గురువుల పేరు, ప్రఖ్యాతలు నిలుపాలన్నారు. ఇంకా ముందు కూడా విద్యార్థుల అవసరాలను, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొక్క కుమార్, సభ్యులు కాలె యాదగిరి, కీర్తి సూరయ్య, మండల భిక్షపతి, చెన్నూరి సత్యనారాయణ, గుండమీది భాస్కర్, పాఠశాల ప్రధానొపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ



దంతాలపల్లి,ఫిబ్రవరి04 (సూర్యన్యూస్) మండలం వేములపల్లి గ్రామంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వేములపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నాయకులు మాటకడుతూ ఎస్సి ఎబిసిడి వర్గీకరణ అంతిమ పోరాటం అని అన్నారు,ప్రతిఒక్కరు డప్పు తో 07 ఫిబ్రవరిన హైదరాబాద్ కు తరలి రావాలని కార్యక్రమంను విజయవంతం చేసి మాదిగల సత్తా చాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగ బిడ్డలు అందరూ ఇంటికోకరు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



కాళేశ్వరం ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని మహాదేవపూర్ మండల్ విద్యుత్ అధికారి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం పెద్దంపేట సూరారం సబ్ స్టేషన్ పరిధిలోని 33 కెవి లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఝాన్సీ రెడ్డి గొప్ప సామాజిక సేవకురాలు అంటూ ప్రశంసలు





### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ఖమ్మం, నల్లగొండ, జిల్లాల ప్రముఖులు..

తొర్రూర్ ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ ప్రముఖ సామాజిక సేవకురాలు, ప్రజా నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఖమ్మం వరంగల్ జిల్లా ప్రముఖులు శ్రీశ్రీ శ్రీ హెూటల్లో మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ముఖ్యులు గన్నారపు లక్ష్మీనారాయణ శారద రాజగోపాల్ లు ఉన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఖమ్మం నల్గొండ జిల్లాల పరిధిలోపేదలకు, అనాథలకు, వృద్ధులకు, విద్యార్థులకు వారు అందించిన సహాయ సహకారాలు మరువలేని అన్నారు. ఝాన్సీ రెడ్డి అనునిత్యం సామాజిక సేవలో మరింత ముందుకు వెళ్లాలని, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ వారి మద్దతు ఉంటుందని అన్నారు. గత కొంతకాలంగాసమాజ సేవలో ఎంతో ముందున్న నాయకురాలు గా ఆమె చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ఎంతో మందికి మేలు చేస్తున్నాయన్నారు. ఈ రోజు ఆమెను సత్కరించడం మాకు గర్వకారణం అని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో ఏమీ ఆశించకుండా, స్వచ్ఛందంగా పని చేసే వ్యక్తిత్వం ఉన్న మనసున్న మహారాణి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి నేటి మహిళా లోకానికి శక్తి అని చాటుతూ, ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మాపై మా కుటుంబం పై మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తుంచుకొని ఇంత గొప్పగా సత్కరించినందుకు ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీరు అందించిన మద్దతు, అభిమానమే నా బలంగా నిలుస్తోంది అని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయడం నా అదృష్టంగా పేదలకు సహాయం చేయడం, విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, మహిళల హక్కుల కోసం పోరాడటం ఇవి నా ప్రధాన లక్ష్యాలు అని వివరించారు. దానిలో భాగంగానేపాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నా కోడలు యశస్విని రెడ్డి ఎమ్మెల్యే గా గెలిపించుకొని నియోజకవర్గ లో అనేక అభివృద్ధి సేవ కార్యక్రమాలు చేపడుతున్నాం అని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా గొప్ప స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హామీ ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సీఎం సహాయనిధి చెక్కులు బాధితులకు అందజేత



### ఏఎంసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్

### పి ఏ సి ఎస్ చైర్మన్ సంపేట రాము

దంతాలపల్లి,ఫిబ్రవరి 4 (సూర్య న్యూస్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని దాట్ల, బీరిశెట్టిగూడెం,పెద్దముప్పారం గ్రామాల్లో ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులనుఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,పేదప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్,కొమ్మినేని రవీందర్, మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,మండల పార్టీ నాయకులు తండ రాములు,మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,పడిదం లింగమూర్తి,జెట్టి ఆజాద్ చంద్రశేఖర్,గుండాల అయిలయ్య,వీరన్న,వెంకటనారాయణ. మద్రు శ్రీను,గణగాని రమేష్,రేసుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రేన్ మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

### వ్యాపారి మృతి చెందిన ఘటనపై నిరసన చేపట్టిన వ్యాపారస్తులు

### మార్కెట్లో మౌలిక వసతులు కల్పించాలంటూ డిమాండ్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి4 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యాపారస్తులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం మృతి చెందిన మిర్చి వ్యాపారి కడారి సదానందం మృతి పట్ల వ్యాపారస్తులు సంతాపం తెలియజేశారు.అనంతరం వ్యాపారస్తులు మాట్లాడుతూ మార్కెట్లో కనీస సదుపాయాలు లేకనే సదానంద మృతి చెందాడని ఆవేదన చెందారు.దీనిపైన ఏ ఒక్కరు కూడా ఇప్పటివరకు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్కెట్లో ఆసుపత్రి లాంటిది ఉంటే సదానందం ప్రాణాలతో ఉండేవారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని,ఆస్పత్రిని వాటికి సంబంధించిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు డిమాండ్ చేశారు.రెండు గంటలకు పైగా వ్యాపారస్తులు నిరసన చెపట్టడం తో మార్కెట్ లో కొనుగోలు నిలిచిపోవడంతో



రైతులు ఆందోలన చెందారు.విషయం తెలుసుకున్న మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల నిరసన జరిగే ప్రాంతానికి చేరుకొని వ్యాపారస్తులు మాట్లాడారు. మార్కెట్లో జరిగిన సంఘటనపై,పలు సమస్యలపై కలెక్టర్ కు, మార్కెట్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. దీంతో వ్యాపారస్తులు నిరసన నిర్మించుకున్నారు. తదుపరి యధావిధిగా మార్కెట్లో ప్రాంతాలు ప్రారంభించారు.

## వరి పంటలో తెగుళ్ల పై రైతులు జాగ్రత్తలు పాటించాలి

### - వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ఇరుగు ఉదయ్ కిరణ్

దంతాలపల్లి ఫిబ్రవరి04 (సూర్య మేజర్ న్యూస్) మండలం లోని తూర్పు తండ గ్రామంలో వరి పంట క్షేత్రలను పరిశీలించిన ఏఈఓ ఇరుగు ఉదయ్



కిరణ్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా జింక్ దాతులోపలను గుర్తించడం జరిగింది జింకు లోపాన్ని నివారణ కొరకు జింకు సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటి కి కలిపి పిచికారి చేసుకోవాలి,కలుపు నివారణ కోసం నాటిన 15 నుండి 20 రోజులకు సై హాలో పాప్ బ్యూటైల్ రెండు వందల ఏభైనుండి 3 వందలఎంఎల్, మెట్ సెలఫురాన్ మీథైల్ంక్లోరీమురాన్ ఇతేల్ అనే మందును ఎనిమిది గ్రాములు రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలిని తెలియజేసారు.అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉంది అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లయితే ట్రై సైక్లోజల్ 0.6 గ్రా లీటరు నీటికి కలిపి విచికారి చేసుకోవాలి.యాసంగి వరిలో కాండం తొలిచే రెక్కల పురుగు ఉధృతిని గమనించడం జరిగింది, దీనికిగాను 15 రోజుల పంట వయసు లేదా పిలక దశలో ఉన్న వరిపైరులో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కేజీలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కేజీలు , లేదా క్లోరంత నిలిప్రోలు గుళికలు ఎకరానికి 4కేజీఇసుకలో కలిపి బురదపదునులో చల్లుకోవాలిని రైతులకు వివరంగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితులపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో వ పలువురు,రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఈనెల 7 న పెద్దమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మంగళవారం రూ.20,216 లు విరాళంగా అందించారు. ఇందులో ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఇట్టబోయిన నాగరాజు, సుంచు చంద్రమౌళి, దొంతరబోయిన రవీందర్ తదితరులు ఉన్నారు.

### ఎదిగి ఒదిగిన వినమ్ర విధేయతకు దక్కిన అరుదైన గౌరవం.



కురవి పిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):మారు మూల తండాలో గిరిజన కుటుంబం లో పుట్టి అందులో ఆడబిడ్డ గా ఎన్నో సవాళ్ళను స్వీకరిస్తూ ఆటుపోట్లను ఎదుర్కొంటూ కమిట్మెంట్ కు కార్య శీలతకు చిరునామా గా వున్నారు.ఎల్లలు ఎరుగని సహనం, సంయమనం పాటిస్తూ ఎంత ఎదిగిన ఓర్పు తో ఒదిగి వున్నారు. అవమానాలను, అవహేళనలు లెక్కచేయకుండా అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని అంచెలంచలుగా ఎదిగి ఎందరికో మార్గ దర్శకమయ్యారు. అధినేత కెసిఆర్ దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సత్యవతి రాథోడ్ ను పలువురు రాజకీయ ప్రముఖులు ప్రత్యక్షం గా పరోక్షంగా అభినందిస్తున్నారు.

# ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి



### -సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి
### -పథకాల అమలులో చిత్త శుద్ధి తో పనిచేయాలి
### -తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ
### -తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు మమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా శాఖ వారి డైరీ ని రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు చేరవేసి మంచి పేరు తీసుకురావాలనీ, ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు వారధిగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో చిత్త శుద్ధితో పని చేయాలన్నారు. మహబూబాద్ జిల్లా తొలి అధ్యక్షులుగా పనిచేసే బదిలీపై వెళ్లిన హరికుట్ల రవి ని, కోశాధికారి రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణార్జున్ రావు ని గజమాలలతో సత్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణాన్ని సభ ఆమోదించింది. తీర్మానం లో తెలిపిన 14అంశాలను పొందుపరిచారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 13 శాతం హెచ్ ఆర్ నుండి 17 శాతానికి పెంచాలి-మహబూబాబాద్ టౌన్ కు సిసిఏ అలవెన్స్ 700 రూపాయలు ప్రకటించాలి ఇప్పటికే పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను తక్షణమే విడుదల చేయాలి ఇప్పటికే కాలాతీతమైన పి ఆర్ సి ని,51 శాతం ఫిట్మెంట్ తో ప్రకటించి ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపాలి,మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో ఏ హెచ్ ఆర్ ఏ ను పునరుద్ధరించాలి, జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్స్ ద్వారా వాటిని భర్తీ చేయాలి,సి పి ఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్స్ స్కీం అమలు చేయాలి,ఉద్యోగుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలి, ఇహెచ్ఎస్ క్యాష్ లెస్ ద్వారా అమలు చేయాలి, నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలలోని కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని విధంగా క్యాడర్ స్ట్రెంతును పెంచాలి, వైద్య ఆరోగ్యశాఖలో విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 142 సవరించాలి, వైద్య ఆరోగ్యశాఖలో మరియు ఇతర శాఖలలో మొదటి రెండవ స్థాయి గెజిటెడ్ పదోన్నతులను కల్పించుటకు డిపిసి కమిటీలను వెంటనే నియమించాలి,జిల్లా టి జి ఓ ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేసి ప్రభుత్వం బిల్డింగ్ నిర్మించాలి, జిల్లాలో టీజీవో సభ్యులకు హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 14అంశాలను పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు, రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ కోల రాజేష్ కుమార్ , జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, సహాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వేలాద్రి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శైలజ, జనగాం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా అధికారులు డిటిఓ సత్యనారాయణ సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ సిపిఓ జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి బిఆర్ఎస్ విప్‌గా మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

### -ప్రజా వ్యతిరేఖ పాలనపై పోరాటం చేస్తా
### -మాజీ సిఎం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను కలిసి
### కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్



కురవి పిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):శాసనమండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ నియమితులయ్యారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నిర్ణయాన్ని మంగళవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ స్పీకర్ కు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజన మహిళనైన తనను గుర్తించి శాసనమండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా అత్యున్నత పదవిని అందించినందుకు తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు, పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లకు మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రజావ్యతిరేక పాలనపై పోరాటం చేస్తూనే ఉంటానని ఆమె అన్నారు.

## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ రిజిస్టార్ గా బాధ్యతలు స్వీకరించిన సుశీల్ కుమార్ మిశ్రా

కాజీపేట ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని (ఎన్ఐటి) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రిజిస్టార్ గా ప్రొఫెసర్ ఎన్వి ఉమా మహేష్ నుండి నూతన రిజిస్టార్ గా సుశీల్ కుమార్ మిశ్రా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి డబ్ల్యూ) డైరెక్టర్ బిద్యాధర్ సుభుది సమక్షంలో రిజిస్టార్ గా సుశీల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సుశీల్ కుమార్ మిశ్రా ప్రస్తుతం ఉత్తర ప్రాంతం డైరెక్టర్ గా, బోర్డ్ ఆఫ్ ట్రైనింగ్, ఉన్నత విద్యా విభాగం విద్య మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్నారు. ఎన్ఐటి వరంగల్ రిజిస్టర్ గా డిప్యూటేషన్ పై పదవిని స్వీకరించడం జరిగింది. సుశీల్ కుమార్ మిశ్రా సుమారుగా 25 సంవత్సరాలకు పైగా పరిపాలన అనుభవాన్ని కలిగి ఉన్నారు రిజిస్టార్గా ఐదు సంవత్సరాలు సేవలందించారు.



## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భారీ ర్యాలీ

### హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య





హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య:బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో 2015లో బేటి బచావో బేటి బచావో కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయినందున జనవరి 22 నుండి మార్చి 8 వరకు లింగ వివక్షత, బాలికల సంరక్షణ లింగ నిర్ధారణ ,పరీక్షల నియంత్రణ చట్టం తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించిననున్నట్లు ఆయన తెలిపారు.
అలాగే వరల్డ్ క్యాన్సర్ డే, లెప్రసీ పై కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

## కానిస్టేబుల్ ఇంట్లో చోరీ..

### 20 తులాల వెండి,రూ.3 వేల నగదు అపహరణ



కేసముద్రం,ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న అంబాల కిరణ్ కుమార్ అనే కానిస్టేబుల్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అంబాల కిరణ్ కుమార్ అనే కానిస్టేబుల్ కేసముద్రంలో విధులు నిర్వహిస్తూ ఉప్పరపల్లి రోడ్డులో నివాసం ఉంటున్నారు. కాటమయ్య పండుగ పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా తన సొంత గ్రామమైన ఇంటికన్నె కు వెళ్లారు. పండుగ అనంతరం మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో దొంగలు పడ్డ విషయం గమనించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.రూ.18 వేల విలువైన 20 తులాల వెండితో పాటు రూ.3 వేల నగదు, గోల్డ్ లాకెట్ తస్కరించబడినట్లు కానిస్టేబుల్ కిరణ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి క్లూస్ టీం ఆధారంగా విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. కాగా ఎస్ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు రాత్రి వేళల్లో ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ దొంగతనాలు జరుగుతుం డడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ





ఇనుగుర్తి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మిక తనిఖీలను చేపట్టారు.తనిఖీలో భాగంగా ఆయన అవుట్ పేషంట్ రికార్డులను,రిజిస్టర్ లను మరియు పలు వైద్య పరికరాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లకు తగిన వైద్యము అందించి వారికి వైద్య సలహాలు ఇవ్వాలని,ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ కాన్పులు పెంచాలని,అలాగే ప్రస్తుత సీజనల్ వ్యాధులకు,వచ్చే వేసవికాలంలో కావలసిన మందులు,ఓఆర్ఎస్ పౌడర్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా అన్ని నేషనల్ మరియు స్టేట్ హెల్త్ ప్రోగ్రామ్స్ మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ తో కలిసి రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కావేటి మంగమ్మ,కృష్ణ కుమారి,హరిత,ఆశాలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయరాదు.

### -బ్లీచింగ్ పౌడర్ తో నీటిని శుద్ధి చేయాలి

### -జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ సీఈ జి లలిత



కురవి ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):నీటిని వృధా చేయరాదని జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ సీఈ జి లలిత అన్నారు మంగళవారం కురవి మండలం కందికొండ గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ సీఈ జి లలిత సందర్శించారు. గ్రామంలోని శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలిం చి నేరుగా సరఫరా అవుతున్నటువంటి నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. అందరికీ నీటిని సమానంగా సరఫరా చేసే విధంగా చూడాలని ఎక్కడ నీటిని వృధా చేసిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకర్ అని శుభ్రం చేస్తూ ప్రతిరోజు తగిన మోతాదులో బ్లీచింగ్ పౌడర్ నీటిలో కలపాలని,లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఎవరికైనా నీటి సరఫరా పై సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని అన్నారు .కార్యక్రమంలో ఈ ఈ కృష్ణారెడ్డి ఎస్ ఇ సురేందర్ ,డి ఈ అనుష,ఏఇ.శ్రీలత,గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.

### తప్పుల తడకగా కుల గణన సర్వే రిపోర్ట్...!

### టి.బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య



సంగెం/ ఫిబ్రవరి 04( మేజర్ న్యూస్ సూర్య ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే రిపోర్ట్ ప్రకారం తప్పుల తడకగా ఉందని బిసి ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య విమర్శించారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...బిసి లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభాను ఎక్కువ చేసి చూపించడం బిసిలను అవమానించడమేనని ఆయనన్నారు.2014 లో బిసిలు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ఆయన ప్రశ్నించారు.కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని ఇది బిసి వ్యతిరేక ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు.ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర అని ధ్వజమెత్తారు.బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.బిసి కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని,అలా చేయకుంటే కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలవుతాయని హెచ్చరించారు.బీసీలకు కొండంత ఆశలు చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు బడ్జెట్లో చూస్తే ఇందులో గోరంత కూడా బీసీల సంక్షేమం కోసం కేటాయింపు చేయలేదన్నారు. బీసీ నాయకులు, బీసీ కుల సంఘాలు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ ఉన్నారు.

# ఉత్తమ ఏపీఓగా కుమారస్వామి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం అదనపు కార్యక్రమం అధికారి (ఏపీవో) కుమారస్వామి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హసన్ పర్తి మండలంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా కుమారస్వామి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భీమదేవరపల్లి మండలంలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించినందుకు ఈ అవార్డు దక్కింది. ఉత్తమ ఏపీవో అవార్డు అందుకున్న కుమారస్వామికి మండలంలోని అధికారులు, నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.



## విద్యార్థులలో మనోధైర్యం నింపేందుకు శిబిరాల నిర్వహణ





కొత్తగూడ,ఫిబ్రవరి 04 (మేజర్ న్యూస్ (సూర్య)వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక సాంఘిక సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో పది రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారయ్య మాట్లాడుతూ విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపడానికి శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఎంత దోహదపడతాయని అన్నారు. కష్ట తరమైన సమయాలలో విద్యార్థులు సమస్యలను వ్యక్తిగతంగా ఎదుర్కొనేలా మనో ధైర్యాన్ని పెంపొందించేందుకు ఈ శిబిరాలు దోహదపడుతాయని, విద్యార్థులు వారి హక్కులను సంరక్షించుకోవడంలో సమర్థతను పెంచుకోవడానికి ఈ శిబిరాలు ఉపయోగ పడుతాయని అన్నారు.పది రోజుల శిక్షణ శిబిరంలో లింగ సమాన సమాజాన్ని నిర్మించే క్రమంలో విద్యార్థుల యొక్క పాత్రను నేర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేష్, రాజశేఖర్ మరియు రోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత పశు గర్భ కోశ వ్యాధులనివారణకై వైద్య శిబిరం

### -సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉంది

### -రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పశు వైద్యాధికారి రాజేందర్.



కురవి పిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన కార్యక్రమం ను మంగళవారం కురవి మండలం మొగిలి చెర్ల గ్రామం లో స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ రాజేందర్ర్, బలపాల పశు వైద్యులు డాక్టర్ నాళ్ళం అశోక్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యధికారి రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిభిరానికి 84 పశు వులు రాగా 48ఎదుకు రాని 32 దూడలకు నట్టల నివారణ మందులు మూడింటికి గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. కార్యక్రమంలో విఏ సంధ్య , మహబూబాబాద్ ఏరియాగోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిళ్ళ రఘువీర్ , గోపాలమిత్రలు భూక్య క్య భాస్కర్, పిట్టల కృష్ణ, బత్తుల సంతోష్ , పశుమిత్ర శారదా గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తం గా ఉండాలి



మహబూబాబాద్(గార్ల )ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య ): సైబర్ నేరల పై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సిఐ రవి నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గార్ల మండల పోలీస్ పరిధిలో ని పూమ్య తండా గ్రామం లో పోలీస్ జాగృతి కళాబృందం చే..గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించరు. రోడ్డు ప్రమాదాలు,డయల్100, బాల్య వివాహాలు,సిసి కెమేరాలు, గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని,మూఢ నమ్మకాలపై మేజిక్ షో తదితర అంశాలపై పాటల ద్వార,సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తూ 1930 సైబర్ టోల్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గార్ల బయ్యారం సీఐ రవి,ఎస్సై రియాజ్ పాషా, ఏ ఎస్ ఐ. నూరుదిన్, పోలీస్ కానిస్టేబుల్స్,కళాబృందం ఇంచార్జి సతీష్ కుమార్, తిరుపతి, పృథ్వి రాజ్, సుమన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన మహబూబాబాద్ పోలీసులు



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ (సూర్య ):కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో మహబూబాబాద్ జిల్లా నుండి పోలీస్ క్రీడాకారులు పతకాలు సాధించగా వారిలో నుండి కొందరు నేషనల్స్ కూడా సలెక్ట్ అయ్యారు.ఆర్ఎస్సై జి శేఖర్ (హ్యాండ్ బాల్ ),ఉమెన్ పీసీ గుగులోత్ అనూష (కబడ్డీ ),పీసీ ఏడెల్లి ప్రవీణ్ కుమార్ (కబడ్డీ ),ఏ ఆర్ పి సి ఎం. లింగ రెడ్డి 10కే ఎం (క్రాస్ కంట్రీ ),మరియు సౌభాగ్య, భార్గవి ప్రొబేబిల్ సెలక్షన్ లిస్ట్ ఉన్నారు. వీరిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అభినందించారు.

### పుల్లూరి కుటుంబానికి పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ



పర్వతగిరి (ఫిబ్రవరి 4) సూర్య న్యూస్ పర్వతగిరి మండలానికి చెందిన పుల్లూరి సారయ్య సమ్మయ్యల తల్లి ఎల్లమ్మ అకాల మరణం చెందినారు. వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అయినవోలు దేవస్థానం కమిటీ సభ్యులు దారం పూర్ణచందర్ మండల నాయకులు రామచంద్రు పిన్నింటి సునీల్ రావు జులపెల్లి సురేందర్రావు జుల్లపెల్లి గంగాధర్ రావు కంటెం సుధాకర్ తదితరులు పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పార్థివ దేహానికి నివాళులు అర్పించారు

### శ్వేతార్కలో ఘనంగా రథసప్తమి పూజలు





వరంగల్ లీగల్: ఫిబ్రవరి 4 :మేజర్ న్యూస్ (సూర్య)ఖాజీపేట్ స్వయంభు శ్రీ శ్వేతార్క ముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో రసప్తమి సందర్భంగా మంగళవారం స్వామికి విశేష పూజలు అభిషేకాలు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో హరికృష్ణ స్వామి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రవి ,భక్తులు తదితరులు హాజరయ్యారు.